జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ఆదివారం | 13 | జూలై | 2025 | పేజీలు: 09

## వైద్యనాథ్ అంత్యక్రియల్లో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



ధారూర్ జులై 12( ప్రజా జ్యోతి): మండల పరిధిలోని అంపల్లి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కర సేవకుడు అంపల్లి వైద్య నాథ్ మృతి చెందిన సందర్భం గా ఆయన అంత్యక్రియల్లో చేవెళ్ల ..మిగతా 2లో




# యెన్కెపల్లి రైతుల ధైర్యం

మా ధైర్యమే కొండ మా భూములకు అండ కొండంత ధైర్యం కొండా విశ్వేశ్వర్ రెడ్డి ధైర్యం

గోశాలను ఇతర ప్రదేశాల్లోకి తరలించండి

ఈ విషయంపై త్వరలో ముఖ్యమంత్రికి విన్నవించడం జరుగుతుంది.

చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి..

యెన్కెపల్లి భూ బాధితులకు అండగా ఉంటామని భరోసానిచ్చిన ఎంపీ




మొయినాబాద్:జూలై 12(ప్రజా జ్యోతి): జిల్లాలో అనేక ప్రభుత్వ భూములు ఉన్నాయని అక్కడికి గోశాలను తరలించాలని..యెన్కెపల్లి లోనే ఎందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయలనుకుంటుందో అర్థం కావడం లేదని ఇదే విషయంపై త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి విన్నవించడం జరుగుతుందని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.యెన్కెపల్లి లోని సర్వే నంబర్ 180లోని 99 ఎకరాల 14 గుంటల ప్రభుత్వ స్థలంలో గోశాల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో అక్కడ సాగుచేసుకుంటున్న రైతులు వారం రోజుల నుంచి నిరసనలో కూర్చుకున్నారు. అయితే అప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే రత్నం, మండల బీజేపీ అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్రెడ్డి ,అధ్వర్యంలో యెన్కెపల్లి రైతులకు బీజేపీ పార్టీ తరపున అండగా నిలుస్తూ మద్దతు ప్రకటిస్తున్నారు. ఇందులో బాగంగా శనివారం సాయంత్రం కొండా విశ్వేశ్వర్ రెడ్డి, యెన్కెపల్లి ..మిగతా 2లో

## సుప్రీంకోర్టు సీజే జస్టిస్ గవాయ్‌ను సన్మానించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ





రాజేంద్రనగర్, జూలై 12 (ప్రజా జ్యోతి): హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ శనివారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయ్, భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పి.ఎస్. నరసింహా లను హర్యానా ..మిగతా 2లో



## సాంస్కృతి సాంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

### బోనాల పండుగకు ఆలయాలకు 27 లక్షల రూపాయల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూలై 12 (ప్రజా జ్యోతి): సాంస్కృతి సాంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట చేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లి లోని రాందేవ్ బాబా ఆలయం వద్ద ..మిగతా 2లో

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జులై 12 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ సాయిబాబా టెంపుల్ వద్ద నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, బ్రహ్మానంద గౌడ్, పి.ఎల్ ప్రసాద్, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు సీజే జస్టిస్ గవాయ్‌ను సన్మానించిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



**మొదటి పేజీ తరువాయి...**

గవర్నర్ బండారు దత్తాత్రేయ సన్మానించారు. భూషణ్ రామకృష్ణ గవాయ్ తో సంభాషించడం చాలా గౌరవం మరియు ప్రేరణ కలిగించే క్షణం అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యనాథ్ అంత్యక్రియల్లో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**మొదటి పేజీ తరువాయి...**

పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,వైద్యనాథ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంబడి బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు,బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి,రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ప్రహలాద్ రావు,శివరాజ్,శ్రీధర్ రెడ్డి,నారోతం రెడ్డి,నరేందర్ రెడ్డి,పాండు గౌడ్,బిజెపి మండల అధ్యక్షులు రాజు నాయక్,రమేష్,రాజేందర్ గౌడ్,బసవలింగం,గ్రామ మాజీ సర్పంచ్ బాబయ్య తో పాటు గ్రామ నాయకులు ఇతర రాజకీయ పార్టీల నాయకులు తదితరులు అంత్యక్రియలో పాల్గొన్నారు.



# యెన్కెపల్లి రైతుల ధైర్యం

**మొదటి పేజీ తరువాయి...**

గోశాల స్థలాన్ని పరిశీలించి అక్కడ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు మద్దతు ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం యెన్కెపల్లి లో గోశాల ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోశాల ఏర్పాటుకు జిల్లాలో అనేక ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని వాటిని కాకుండా యెన్కెపల్లి లోని సాగు భూములను పేద రైతుల నుంచి లాక్కోవడం సరైనది కాదని అన్నారు.యెన్కెపల్లి భూ బాదితులకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తునే ఉంటామని పేర్కొన్నారు. ఇదే విషయంపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని





కలిసి పూర్తి వివరాలు వెల్లడించి యెన్కెపల్లి రైతులకు న్యాయం చేసే విధంగా కృషి చేస్తానని రైతులకు భరోసానిచ్చారు. యెన్కెపల్లి లోని ప్రభుత్వ స్థలం సాగుకు పనికి వచ్చేదని దీనిని ప్రభుత్వం దృష్టిలో ఉం చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రత్నం, సీనియర్ నాయకులు ప్రభాకర్రెడ్డి, మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు దారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, మోర నర్సింహ్మారెడ్డి, ప్రభాకర్ యాదవ్, జగపతి యాదవ్, శ్రవణ్ యాదవ్, రైతులు సికిందర్, డప్పు రమేష్, న్యాలటి మహిపాల్, న్యాలటి చిట్టిబాబు, ఈశ్వర్ రైతులు పాల్గోన్నారు.

# సాంస్కృతి సాంప్రదాయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**మొదటి పేజీ తరువాయి...**

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అత్యంత ప్రీతిపాత్రమైన బోనాల పండుగను పురస్కరించుకుని,మైలార్దేవపల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్, శాస్త్రి పురం డివిజన్ల పరిధిలోని అమ్మవారి ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు, బోనాల సంబరాలను ఘనంగా నిర్వహించేందుక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఉదారంగా నిధులు కేటాయించి శనివారం తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ కమిషన్ చైర్మన్ చిన్నరెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 27 లక్షల రూపాయల 79 చెక్కులను ఆయా ఆలయ కమిటీల ప్రతినిధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ఈ పండుగను భక్తులు ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అన్ని పండుగలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా



చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలోఎండోమెంట్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి, ఆలయ ఈఓ రమాదేవి, సిద్దులాగుట్ట దేవాలయం ఈఓ రామ శర్మ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ నగర్‌లో పట్టపగలే ప్లాట్‌ను కబ్జా చేసేందుకు
# యత్నించిన రౌడీ మూకలు

**ఇంట్లో సామాన్లు బయటపడేసి చంపేస్తామని బెదిరింపులు**

**రాజకీయ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న రౌడీ మూకలు**

**పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన యజమాని పాలడుగు నాగేశ్వరరావు**



కూకట్ పల్లి, జులై 12 (ప్రజా జ్యోతి) : 20 సంవత్సరాలుగా మా స్వాధీనంలో ఉన్న మేము కొనుగోలు చేసిన ప్లాట్ ను పట్టపగలే దౌర్జన్యంగా రౌడీ ముఖాలతో వచ్చి రాజు యాదవ్ అతని అనుచరులు ఖబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు.. అందులో ఉన్న రెండు గదుల్లో ఒకటి వాచ్ మెన్ నివాసం ఉంటుండగా అతన్ని అతని కుటుంబాన్ని చంపేస్తామంటూ బెదిరించి దౌర్జన్యంగా వారి సామాన్లను రోడ్డుపైకి విసిరేశారు. ఎంతో కాలంగా మియాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని గోపాల్ నగర్ లో గల మా ప్లాట్ నంబర్ 802 కు పూర్తి హక్కుదారులుగా రిజిస్టర్డ్ దస్తావేజుల ద్వారా కొనుగోలు చేసి గదులు నిర్మించి చుట్టూ ఫెన్సింగ్ (ప్రహరీ) ఏర్పాటు చూసుకోవడం జరిగింది. అంతే కాకుండా ఈ ప్లాట్ కు కరెంట్ కనెక్షన్, మున్సిపల్ టాక్స్, వాటర్ కనెక్షన్ ఎల్ ఆర్ యస్ తో అన్ని ఉండి నేను పొజిషన్ లో ఉన్నాను. గత ఫిబ్రవరి నెలలో కూడా ఇదే విధంగా బెదిరింపులకు దిగి కబ్జాకు యత్నించగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి పోలీసు అధికారులు సత్వరం స్పందించి చర్యలు తీసుకున్నారు.

దీంతో తోకముడిచిన కబ్జాదారులు రౌడీ మూకలు తిరిగి శుక్రవారం మళ్లీ కొందరు రౌడీలను తీసుకొని వచ్చి మా ప్లాట్ లో నివాసం ఉన్న వాచ్మెన్ కుటుంబాన్ని బెదిరించి సామాన్లను రోడ్డుపై పాడేసి స్థలంలో తిష్ట వేయడానికి ప్రయత్నిస్తున్నారు. పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో సైబరాబాద్ కమిషనర్ మహంతి కి ఫిర్యాదు చేయడం జరిగింది.

గతంలో రెండు సార్లు కబ్జాకు యత్నించిన రాజు యాదవ్ మళ్లీ తన అనుచరులు రౌడీలతో వచ్చి ఖబ్జా చేస్తున్నా పోలీసులు కనీసం చర్యలు తీసుకోవడం లేదు. రాజు యాదవ్ రాజకీయ అండదండలతో కబ్జాలకు పాల్పడుతున్న పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడం దారుణం. ఇప్పటికైనా పోలీసులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాను.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం

**ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు**

**తలారి సురేష్**



బషీరాబాద్ జులై 12 ప్రజా జ్యోతి స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వ నిర్ణయం హర్షణీయమని బషీరాబాద్ మండలం మంతటి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తలారి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలో బీసీ డిక్లరేషన్ భాగంగా మాట ఇచ్చిన ప్రకారంగా స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించడం జరిగిందని ఆ విధంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కేబినెట్ రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఆర్డినెన్స్ ద్వారా 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది.ఈ గొప్పతనం కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. తెలంగాణ కేబినెట్ మంత్రులకుఎమ్మెల్యే బియ్యాని మనోహర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తలారి సురేష్ అన్నారు.

## అధైర్య పడకండి అండగా ఉంటా



యాలాల్ జులై 12 ప్రజా జ్యోతి యాలాల మండల కేంద్రంలో ఇటీవల మరణించిన రాములు గౌడ్ కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి శనివారం పరామర్శించి, బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు. రాములు గౌడ్ కుమారుడు పాండు గౌడ్ కు ప్రగాఢ సానుభూతి తెలిపి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సిద్రాల శ్రీనివాస్, కరణం పురుషోత్తమరావు, పరిమళ, రాములు, శేఖర్, కిషన్, గౌస్, బషీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధే బిజెపి ప్రధాన లక్ష్యం

**భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న బోర్డు సభ్యురాలు నర్మద.**



తిరుమలగిరి జులై 12 (ప్రజాజ్యోతి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 8వార్డులలో అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద అన్నారు.కంటోన్మెంట్ బోర్డు 3వ వార్డులోని భారానా నారాయణ దేవాలయం బస్తీ,ముత్యాలమ్మ ఆలయం వద్ద బోర్డు నిధులు 9లక్షలతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం ఆమె ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతు మల్కాజ్ గిరి ఎంపి ఈటెల రాజేందర్ సహకారంతో నియోజకవర్గంలోని 8వార్డులలో ప్రజలకు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు అధ్యక్షులు అరుణ్,బివిన్ శ్రీనివాస్,మాచర్ల శ్రీనివాస్,విజయానంద్,బస్తీవాసులు అంజుమ్ బేగం,అస్మా బేగం,కన్య, మనోజ్,ఆరీఫ్, జీతూ,నరేష్,అజ్జు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తగిలిన వ్యక్తిని పరామర్శించిన మాజీ జెడ్పీటిసి



దౌల్తాబాద్ జులై, 12(ప్రజాజ్యోతి): దౌల్తాబాద్ మండలంలోని చల్లాపూర్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ శేఖర్ తండ్రి శామప్ప టీచర్ మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీటిసి కోట్ల మైపాల్. అదేవిదంగా సూర్య పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు ఎమ్ అంజి కరెంటు షాక్ తో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నాడని తెలియడంతో వెంటనే స్థానిక హాస్పిటల్ దగ్గరికి వెళ్లి కరెంట్ షాక్ తగిలిన వ్యక్తిని మాజీ జెడ్పిటిసి పరామర్శించారు.ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ ముదిరాజ్ రొయ్యల బాలరాజ్ రమేష్ మహిపాల్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా మండల కమిటీల ఏర్పాటుకు విస్తృత స్థాయిలో కసరత్తు

**కాంగ్రెస్ పార్టీలో పనిచేసే నాయకులకు గుర్తింపు**

**టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



కూకట్ పల్లి, జులై 12 (ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోంది. ఇందులో భాగంగా కామారెడ్డి జిల్లా పరిధిలోని జుక్కల్, ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్ శనివారం పర్యటించారు. జిల్లా, మండల కమిటీల ఏర్పాటుకు అయిన స్థానిక నాయకులతో కలిసి విస్తృత కసరత్తు చేశారు. పార్టీ కోసం పనిచేసే నాయకులను కొందరి ఎంపిక చేసి అధిష్టానానికి పంపించారు. అధిష్టానం నిర్ణయం మేరకు త్వరలో నూతన కమిటీలను ప్రకటిస్తామని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. నాయకులు అజ్మతుల్లా, ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కైలాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ



కూకట్ పల్లి, జూలై 12 (ప్రజా జ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర మంత్రిమండలి తీర్మానించడంపై హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘాల జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో వివిధ సంఘాల బీసీ నాయకులు కలిసి చేసిన పోరాట ఫలితమే అని కొనిగాడుతూ సంబంధిత చట్ట సవరణకు ఆర్డినెన్స్ జారీ చేసి బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెల్ల హరికృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.

## బసవతారక నగర్ గుడిసె వాసులకు అక్కడే ఇల్లు నిర్మించి ఇవ్వాలి

**పానుగంటి పర్వతాలు**



శేరిలింగంపల్లి, జూలై 12 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో బసవతారక నగర్ లో వారు 30 సంవత్సరాల నుండి.పొట్ట జీవనం కోసం వచ్చి గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వీరికి.ఇక్కడే ఆధార్ కార్డు రేషన్ కార్డు ఓటర్ లిస్టు కార్డు అన్ని ఉన్నాయి.కొంతమందికి ఇక్కడే పెళ్లిళ్లు జరిగినాయి పిల్లలు కూడా పుట్టారు.కొంతమంది ఇక్కడ చనిపోయి ఇక్కడే దహన సంస్కారాలు కూడా జరిగాయి. ఈలా చరిత్ర ఉన్న వీళ్ళకు. న్యాయం జరగాలి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఒక న్యాయం.గూటి కోసం కూటి కోసం బ్రతుకుతున్న. ప్రజలకు ఒక న్యాయం పాలకులు ఎవరైనా కావచ్చు పార్టీలు ఏవైనా కావచ్చు కానీ పేద ప్రజలపై చూపుతున్న చేస్తున్న అన్యాయం ఒకటే.అందుకే ఎర్రజెండా పార్టీలు పేదవారికి అండగా నిలిచాయి బసవతారక నగర్ ప్రజలకు ఇక్కడేఇల్లు నిర్మించి ఇచ్చేవరకు. ప్రజా ఉద్యమాలు చేసి ప్రభుత్వాల మెడలు వంచి ఇక్కడే ఇల్లు పట్టాలు ఇప్పించే వరకు ఈ పోరాటం ఆగది అని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి సిపిఐ రామకృష్ణ మాట్లాడుతూ...గత బిఆర్ఎస్ ప్రభుత్వం గుడిసెలు కుల్చినప్పుడు. ఈరోజు ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ఇక్కడికి వచ్చి పరమశించి. వీళ్లకు మా. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చిన వెంటనే పేద ప్రజలు కనపడడం లేదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కె చందు యాదవ్, శేరీలింగంపల్లి సిపిఐ సహాయ కార్యదర్శి. బి నారాయణ. కే కృష్ణ సిపిఎం జగదీష్ సిపిఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమవుతున్న యువనేత శివ చౌదరి

**ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు భరోసా గా నిలుస్తున్న కెపిహెచ్బి డివిజన్ యువ నాయకుడు**



కూకట్ పల్లి, జూలై 12 (ప్రజా జ్యోతి) : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి డివిజన్ పరిధిలో ప్రజల మద్దతు మీదే ఎదుగుదల సాధిస్తున్నరు యువ కాంగ్రెస్ నాయకుడు శివ చౌదరి. నియోజకవర్గ ప్రజల మధ్య ఉంటూ, సమస్యలు ఎదురైన ప్రతిసారీ "నేనున్నా" అనే నినాదంతో ముందడుగు వేస్తున్నారు. ప్రజా సేవకే ప్రాధాన్యత ఇస్తూ, రాజకీయ ప్రయోజనాలకంటే మానవీయ విలువలకు పెద్దపీట వేస్తున్న ఆయన ఇటీవల మరొకసారి తన పెద్దమనసును చాటుకు న్నారు. ఇటీవల యువ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ప్రణతి తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న శివ చౌదరి, వారి నివాసానికి స్వయంగా వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అవసరమని గుర్తించి, రూ. 10,000 సాయం అందజేశారు. కుటుంబ సభ్యుల్లో ఒకరిగా కనిపిస్తూ, మాటలకంటే చేతలతో ముందుంటూ సేవా కార్యక్రమాల్లో నిమగ్నమవుతున్నారు.

ఇంతకుముందు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న దళిత రత్న అవార్డు గ్రహీత, ఎస్సీ ఎస్టీ ప్రెసిడెంట్ బాబ్జీ కుమార్‌కు హాస్పిటల్‌లో అత్యవసరంగా రూ. 1,42,000 తన సొంత డబ్బుతో చెల్లించి, ఆసుపత్రిలో తగిన చికిత్స జరిగేలా చూసి కుటుంబ సభ్యుడిగా ఉన్నారు. ఈ విషయం పెద్దగా బయటపడకుండా, ప్రచారానికి దూరంగా ఉండే శైలిలో ఆయన సహాయాన్ని అందించారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకతీతంగా సహాయ హస్తం అందించడంలో శివ చౌదరి ముందుంటారు. సేవ కోసమే రాజకీయం అనిపించేలా ఆయన ఎదుగుతున్నారు. నియోజకవర్గంలో 'నేనున్నా నీకు' అనే మాటే ప్రజల నోళ్లలో నానుతోంది. క్రమంగా యువతలో విశ్వాసం పెంచుకుంటూ, కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెంచేలా తన పాత్రను బలంగా నిలబెట్టుకుంటున్న ఆయన సేవా కార్యక్రమాలకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## అత్తాపూర్‌లో యువకుడిపై హత్యాయత్నం



**ఇద్దరు నిందితులు అరెస్ట్, పరారీలో మరో ఇద్దరు నిందితులు**

రాజేంద్రనగర్, జూలై 12 (ప్రజా జ్యోతి) ఓ యువకుడు పై నలుగురు వ్యక్తులు దాడి హత్య చేయడానికి ప్రయత్నించిన ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.అత్తాపూర్ సిఐ నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులేమాన్ నగర్ లో నివసించే మహమ్మద్ రెహాన్ అత్తాపూర్ పిల్లర్ నెంబర్ 203 జెప్టో స్టోర్లో డ్రైవర్గా పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే శుక్రవారం డ్యూటీకి వచ్చిన మహమ్మద్ రేహాన్ తో పాటు స్టోర్లో పని చేసే మహమ్మద్ సలేమాన్, మహమ్మద్ యూనిస్ యువకులు ఉద్దేశపూర్వకంగా గొడవ పెట్టుకుని మహమ్మద్ ఇమ్రాన్, సలీం లతో కలిసి పదునైన ఆయుధంతో మహమ్మద్ రెహాన్ భుజం, కాళ్లపై దాడి చేశారు. తీవ్రంగా రక్త గాయాలు కావడంతో నిందితులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడని, ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి హత్యాయత్నం కేసు నమోదు చేసి నిందితులు మహమ్మద్ సులేమాన్, మహమ్మద్ యూనిస్ లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. మరో ఇద్దరు నిందితుల మహమ్మద్ ఇమ్రాన్, సలీం పరారీలో ఉన్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి సన్మానించిన తిరుమల హిల్స్ కాలనీ వాసులు



రాజేంద్రనగర్, జూలై 12 (ప్రజా జ్యోతి) రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మైలార్దేవపల్లి లోని వారి నివాసం వద్ద కలిసిన బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ తిరుమల హిల్స్ కాలనీవాసులు శనివారం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఇటీవల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. తిరుమల హిల్స్ కాలనీలో 35 లక్షల రూపాయల వ్యయంతో రోడ్లు త్వరితగతిన పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది, బిసి లకు స్థానిక ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పిస్తూ క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని ప్రస్తావిస్తూ దానికై ఎమ్మెల్యే చేసిన కృషిని కాలనీవాసులు కొనియాడారు. సమస్యలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తూ, నిత్యం ప్రజల సమస్యలను తీరుస్తున్న నాయకుడు హరీష్ గౌడ్ ను ఎమ్మెల్యే ప్రత్యక్షంగా అభినందించారు. ఇంకా ఎక్కడైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాలనీవాసులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ సంజీవ్ ,జనరల్ సెక్రటరీ రత్నాకర్, కాలనీ పెద్దలు జ్ఞానేశ్వర్, ప్రతాప్ రెడ్డి, కాలనీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి




## అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ 27వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అధ్యక్షులు చేపూరి రాజు

**హైదరాబాద్, జూలై 12 (ప్రజా జ్యోతి) :** అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ 27వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం హిమాయత్నగర్లోని ఎస్ఎన్ రెడ్డి భవన్లో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చేపూరి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ ఆష్మీ, ఖదర్ అలీ ఖాన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పార్టీ రాష్ట్ర కమిటీని వారు ప్రకటించారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జ్యోతిబాయి, కార్యదర్శిగా కె.అంజయ్య, ఉపాధ్యక్షులుగా శేఖర్, సలహాదారుగా విజయ్కుమార్ నియమించారు. అనంతరం మాట్లాడుతూ గత ఏడు దశబ్దాలుగా దేశాన్ని పాలిస్తున్న పార్టీలు పేదలకు చేసింది ఏమి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేయాలని లేనిపక్షంలో గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతు ఒదని హెచ్చరించారు. అదేవిధంగా భారతదేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నదని గొప్పలు చెబుతున్న ప్రధాని మోదీ దేశంలోని 85 కోట్ల మందికి ఎందుకు ఉచితంగా రేషన్ ఇస్తున్నారని వారు ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా దళితులు, మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని, ఈ దాడులు రాబోయే రోజుల్లో దేశానికి అత్యంత ప్రమాదకరంగా మారుతాయని ఆయన వారు ఆందోళన వ్యక్తం చేశారు.

మతం, కులం పేరుతో దాడులు చేసే వారిని ఉక్కు పాదంతో అణచి వేయాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుందని వారు స్పష్టం చేశారు.

# మొగిలిగిద్ద గ్రామంలో 50 లక్షలతో మైనారిటీ కమ్యూనిటీ హాల్ భవనం మంజూరు

### ప్రొసీడింగ్ అందజేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఎమ్మెల్యేను సన్మానించిన మొగలిగిద్ద మైనారిటీ నాయకులు మరియు గ్రామస్తులు



**నందిగామ, జూలై 12(ప్రజాజ్యోతి):** మొగిలిగిద్ద గ్రామంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు మొగలిగిద్ద గ్రామంలో మైనారిటీ జనాభా ఎక్కువ ఉన్నందున మైనార్టీ లకు కమ్యూనిటీ హాల్ (షాది ఖానా) మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేసిన వెంటనే మొగలిగిద్ద గ్రామంలో కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మైనార్టీ కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం 50 లక్షల రూపాయలు మంజూరు అయిన నేపథ్యంలో ప్రొసీడింగ్ ను మొగిలిగిద్ద నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా మొగిలిగిద్ద మైనార్టీ నాయకులు వీర్లపల్లి శంకర్ గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్రాజ్ గౌడ్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంబటి రాజు, మైనారిటీ నాయకులు మాలిభాయ్, రావుఫ్ బాయ్, పాషా భాయ్, హజి భాయ్, లతీఫ్ భాయ్, ఖలీల్, బబ్లు, షాబీర్, ఫాజిల్, అమిర్, సమీర్, తబ్రేజ్, అంబటి రంజిత్, భరత్, కుమార్, లడ్డు తదితర మైనార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# కాలనీల అభివృద్ధి కార్యక్రమాల పై ఫీల్డ్ విజిట్ చేసిన రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి





**మహేశ్వరం, జులై 12,(ప్రజా జ్యోతి )** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ కాలనీల అధ్యక్షులు తమ కాలనీలలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణ రాష్ట్ర టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసిం హారెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు వారికి ఇచ్చిన హామీ మేరకు నాడు పలు కాలనీల ప్రెసిడెంట్లను కలుపుకొని విజ్ఞానపురి కాలనీ, న్యూ నంది హిల్స్, ప్రశాంతి హిల్స్, కాలనీలో పర్యటిం చారు. అలాగే వన మహోత్సవంలో భాగంగా డి ఎల్ ఆర్ ఎల్ కాలనిలో మొక్కలు నాటారు. అలాగే ఎక్కడెక్కడ సిసి రోడ్లు అవసరం, ఉన్నాయి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడ అవసరం ఉంది అని వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అమీర్పేట్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి,10వ వార్డు మాజీ కార్పొరేటర్ ముద్ద పవన్, 8వ వార్డ్ మాజీ కార్పొరేటర్ హరినాథ్ రెడ్డి, చల్లా ప్రభాకర్ రెడ్డి,సుభాష్ రెడ్డి,మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లపై మంత్రివర్గ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



## హర్షం వ్యక్తం చేసిన బీసీ నాయకులు

**కొడంగల్ జులై 12 ప్రజా జ్యోతి న్యూస్**
సింగిల్ విండో వైస్ చైర్మన్ వేణుగోపాల్ ముదిరాజ్ తాలూకా బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్ లు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చేందుకు మంత్రివర్గంలో నిర్ణయం తీసుకోవడం పట్ల కొడంగల్ తాలూకా జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున హర్షం వ్యక్తం చేస్తున్నాం. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కుల గణన చేసి దేశంలోనే తెలంగాణ ని మొట్టమొదటి రాష్ట్రం గా చరిత్రలో నిలిపారన్నారు.

అదేవిధంగా కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం హామీలను అమలు చేయాలని కోరుతున్నాం. బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల్లో ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఇంతకుముందే తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని శాసనసభలో ఆమోదించి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ గారి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది, బీసీల రిజర్వేషన్ల విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చి బిసి రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో లింగానపల్లి మధు యాదవ్. తదితరులు పాల్గొన్నారు

# బోనాల ఉత్సవాలకు అమరేందర్ రెడ్డి ని ఆహ్వానించిన చత్రపతి శివాజీ యూత్ సంఘం సభ్యులు



**మహేశ్వరం, జులై 12,(ప్రజా జ్యోతి )** మహేశ్వరం నియోజకవర్గంలో బడంగ్పేట మున్సిపాలిటీలో బాలాపూర్ గ్రామంలో బోనాలు ఉత్సవం సంధర్బంగా 18 న తొట్టెల విగ్రహాల ఊరేగింపు కి కాంటెస్తెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి ని ఆహ్వానించిన చత్రపతి శివాజీ యూత్ సంఘం సభ్యులు సత్యప్రకాష్, మిట్టు, టి దినేష్, జయవర్ధన్, ఉదయ్ కుమార్, అరుణ్ కుమార్, సి హెచ్ పవన్ కుమార్, బి మహేష్, పి సాయి, కె వరుణ్, జి సాయి కుమార్, ఎం దినేష్, వంశీ, జాషు జొన్నాడ పోచమ్మ ఆలయ కమిటీ సబ్యులు జె భరత్ కుమార్, జె సుదర్శన్, జె శివ, జె మహేష్, జె మధు, జె భాను, శ్రీకాంత్, పవన్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## "గో గో కార్ డిటైలర్స్" షోరూమ్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం, జులై 12,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని న్యూ మారుతి నగర్, పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లైన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "గో గో కార్ డిటైలర్స్" షోరూమ్‌ను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో పెద్దబావి ఆనంద్ రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, పెద్దబావి శ్రీనివాసరెడ్డి, రామిడి రామిరెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ నుండి నాదర్గుల్ రోడ్డు పనులను పరిశీలించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం, జులై 12,(ప్రజా జ్యోతి) మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గాంధీనగర్ నుండి నాదర్గుల్ ప్రారంభమైన రోడ్డు పనులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డుపనులకు అడ్డుగా ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు సంబంధిత ఫారెస్ట్, విద్యుత్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. రహదారి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, ప్రజలకు త్వరితంగా అందుబాటులోకి తేవాలని అధికారులను ఆమె ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులు, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డీఈ, ఏఈలు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, నాదర్గుల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరు అభివృద్ధి జరగాలంటే

# నిఖార్సైన యువత సర్పంచ్ కావాలి

**స్వచ్ఛందంగా సేవ చేసే గుణం ఉన్న యువత కావాలి.**

**సర్పంచ్ సీటుపై ప్రయత్నాలు ముమ్మారం చేసిన యువ నేతలు.**

**గ్రామంలో జోరుగా ప్రచారాలు సేవా కార్యక్రమాలు,**

**రిజర్వేషన్ లను బట్టి పోటి చేసే ఆలోచనలో యువ నాయకులు,**

**-అధికార పార్టీలో ఇప్పటి నుంచే నాయకుల మిలకాత్.**

ధారూర్ జూలై 12 (ప్రజా జ్యోతి) ఆగష్టులో నెల చివరి వారం వరకు పంచాయతి ఎన్నికలు పూర్తి చేస్తామని మంత్రి వర్గంలో కీలక నాయకులూ వెల్లడించడంతో వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం నాగసముందర్ గ్రామలో రాజకీయాలు రోజు రోజుకు హట్ హట్‌గా మారుతున్నాయి .సర్పంచ్ కావాలనే ఉద్యేశంతో యువ నాయకులు ముఖ్య నాయకులను కలవడం అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం మొదలు పెట్టారు. కాగ రిజర్వేషన్ ను బట్టి పోటి చేసే యోచనలో ఉన్నట్లు పలువురు యువ నాయకులు చెబుతున్నారు.పంచాయతి ఎన్నికలలో పోటికి ఇప్పటి నుండే ప్రేయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారు.





గ్రామ సర్పంచ్ కు పోటి చేసే అభ్యర్థులు గ్రామంలో నాయకులను,ఓటర్లు.మహిళా సంఘాల సభ్యులను యువజన సంఘాల నాయకులను. ఉపాది హామీ కూలీలను కలవడం మొదలు పెటడం ప్రారంబించారు.యువ నాయకులు అందరు సర్పంచ్ కు పోటి చేసి గెలవాలని గెలిచిన అనంతరం ఉన్న ఊరుకు సేవ చేయాలనే బావనలో ఉన్నట్లు కనిపిస్తుంది.పోటికి అందరు సిద్దంగా ఉండడంతో కేవలం ప్రస్తుతం రిజర్వేషన్ కొరకు ఎదురు చూస్తున్నారు.సర్పంచ్ కావాలనే ఉద్యేశంతో యువనాయకులు ఉనట్లు తెలుస్తుంది.గ్రామంలో ప్రజలకు ఆపదలు వస్తే సహాయం కోరి వచ్చిన వారిని ఆదుకోవడం మొదలు పెట్టారు.అందరికి మేము ఉన్నామంటూ ఎవరికి తోచిన సహాయం వాళ్ళు చేసుకుంటూ ముందుకు వెళుతున్నారు.పోటి చేసే అభ్యర్థులు గ్రామంలో ఉన్న సీనియర్ నాయకులను యువకులను ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజలలో తిరుగుతున్నారు.ప్రస్తుతం పోటి చేసే యువకులను గ్రామంలో అందరిని అందరు గుర్తు పాడుతారు.ఒక్క సామన్య కార్యకర్తలుగా ఉండి వివిధ రాజకీయ పార్టీలలో ఎదిగారు. ప్రతి రోజు గ్రామంలో ప్రజల వద్ద ఉంటూ ఎదో ఒక్క రకంగా ప్రజలకు చోరువ అవుతున్నారు.సర్పంచ్ ఆశవహులో 01,కొల్లి వెంకటేశం.ఒక సామన్య కార్యకర్త నుండి ప్రస్తుతం గ్రామా కాంగ్రెస్ పార్టి అద్యక్షుని ఓదలో కొనసాగుతున్నారు.మంచి విద్య వంతుడు .రాజకీయాలపై అవగాహన కలిగి ఉన్నాడు. 02,వడ్డే ఎల్లప్ప.క్రింది స్థాయి నుండి పార్టీలాలో పని చేసి గుర్తింపు తెచుకొని మండల స్థాయిలో వివిధ హొదాలో పనిచేసారు.నిత్యం గ్రామా ప్రజల మద్యనే ఉండే యువ నాయకులు. 03.తంగేడిపల్లి రాము యాదవ్.ఒక్క సామన్య కార్యకర్తగా నుండి ప్రస్తుతం ధా రూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ గా కొనసాగుతున్నారు. 04.దర్జీ రాజు.సామన్య కార్యకర్త నుండి ఓ పార్టీలో సీనియర్ నాయకులుగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. 05.బాసినిపేట మాణికంటరెడ్డి.ఓ రాజకీయ పార్టీలో పని చేసుకుంటూ గ్రామా స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎదిగారు. 06.సిద్దునురి యాదగిరి.ఓ పార్టి కార్యకర్త నుండి మండల స్థాయి నుండి జిల్లా లెవల్లో సోషల్ మీడియా విభాగంలో పనిచేస్తు_న్నారు. 07.మాదారి యద్దప్ప.సామన్య కార్యకర్తగా పని చేస్తున్నారు. 08,చిట్టిమిల్ల గణేష్.గ్రామంలో ఓ పార్టీలో సామన్య కార్యకర్తగా మొదలు పెట్టి సీనియర్ నాయకులతో కలసి వివిధ కార్యక్రమం లలో పాల్గొంటున్నారు. 09,ఎన్కేపల్లి లక్ష్మన్,ఓ పార్టీలో చేరికల కమిటిలో పని చేస్తున్నారు.విద్య వంతుడు వివిధ కార్య క్రామాలలో పాల్గొంటు న్నారు. 10,బేగారి రవీందర్.ప్రస్తుతం ఓ పార్టీలో కార్యకర్తగా పనిచేస్తున్నారు.గ్రామంలో సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు వస్తుందోనని యువ నాయకులు ఎదురు చూస్తున్నారు.ప్రస్తుతం గ్రామంలో సర్పంచ్ సిట్ కోసం అందరు యువకులే పోటికి సిద్దంగా ఉండడం విశేషం. గ్రామానికి స్వచందంగా సేవ చేయడానికి అందరు సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుంది.ఎలగైన సర్పంచ్ ఎన్నికలలో పోటి చేసి సర్పంచ్ కావాలని యువకులు ప్రయత్నాలు చేస్తున్నారు.పోటి చేసే యువకులు గ్రామాలలో సేవా కార్యక్రమాలు మొదలు పెట్టారు.రిజర్వేషన్ జనరల్ వస్తే 08 మంది యువ నాయకులు పోటి చేయడానికి సిద్దంగా ఉంటె 02 మాత్రం యువ నాయకులు రిజర్వేషన్ ఎస్సి వస్తే పోటి చేయడానికి సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుంది.ఏది ఏమైనా ప్రస్తుతం రాజకీయాలలో యువకులు రావాలి అనే మాటను నిజం చేస్తున్న యువ నాయకులు వేసి చూడాల్సిందే సర్పంచ్ పదవీ ఎవరిని వరిస్తుందో అ అదృష్టం ఎవ్వరికి దక్కునో మరి కొన్ని రోజులో తెలుస్తుంది.

# బాలాపూర్ ఆర్‌సిఐలో చిరుత కలకలం

**భయాందోళన చెందుతున్న స్థానిక ప్రజలు**

**అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరించిన**

**డిఫెన్స్ ల్యాబొరేటరీ స్కూల్ యాజమాన్యం**



మహేశ్వరం, జులై 12,(ప్రజా జ్యోతి ) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ ఆర్సిఐ లో చిరుత పులి సంచారం కలకలం రేపుతుంది. దీంతో స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. బాలాపూర్ ఆర్సిఐ లో చిరుతపులుల సంచారం కలకలం రేగుతోంది. రెండు చిరుతపులులు తిరుగుతున్నాయని, ఆర్ సి ఐ క్యాంపస్లో జనాలు పిల్లలను బయటకు పంపవద్దు అంటూ డిఫెన్స్ ల్యాబొరేటరీ స్కూల్ యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. చిరుతల ఆనవాళ్లు సీసీ కెమెరాల్లో గుర్తించినట్లు వెల్లడించారు. దీనితో ఆర్సీఐ పరిసర ప్రాంతాల్లో ఉన్న మల్లాపూర్, బాలాపూర్ ప్రాంత వాసులు భయంతో వణికి పోతున్నారు.స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# చెట్ల పెంపకంతోనే ప్రాణకోటికి మనుగడ



## శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ పిలుపు

**అబ్దుల్లాపూర్ మెట్టు జూలై 12 (ప్రజా జ్యోతి)** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, పర్యావరణ పరిరక్షణతోనే సమస్త ప్రాణకోటి మనుగడ కొనసాగుతుందని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సతీష్ అన్నారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా తుర్కయంజాల్ శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపాల్ శమంతకమణి ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటి వాటికి నీరు పోశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏజీఎం సతీష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి లో లభించే వనరులతో తన జీవితాన్ని సుఖమయం చేసుకోవ డానికి ప్రయత్నం సాగిస్తున్నాడు. పర్యావ రణం పై జరుగుతున్న ప్రయోగాల ఫలితంగా జీవకోటికి ముప్పు వాటిల్లేందుకు కారణం అవుతున్నాడు .మానవుడు నివాస గృహాల కోసం,వంట చెరుకు కోసం విచక్షణ రహితంగా చెట్లను నరికి వేస్తున్నారు. చెట్లు గాలిలోని కార్బన్డయాక్సైడ్ ను గ్రహించి గాలిని శుభ్రపరుస్తాయని చెట్లు ఉష్ణోగ్రత నియంత్రణకు తోడ్పడుతాయని ఇలాంటి బాధ్యతను నిర్వర్తిస్తున్న చెట్లను నరికి వేయడం మానవ వినాశ నాన్ని కోరి తెచ్చుకోవడమే అన్నారు. అనంతరం ఆర్ఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పూర్వకాలంలో చెట్లను దైవ స్వరూపంగా భావించి పూజించేవారని వాటికి ఎలాంటి హాని తలపెట్టకుండా సంరక్షించే వారిని అందుకే వృక్షో రక్షతి రక్షితః అని పెద్దలు అన్నారన్నారు. మానవుడు తన తెలివితేటలను సక్రమంగా ఉపయోగించుకోలేక తనకు ఎంతో మేలు కలిగించే చెట్లను ధ్వంసం చేస్తూ సమస్త జీవకోటి విధ్వంసానికి కారణం అవుతున్నాడన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఒక చెట్టును నరికి వేయ వలసి వస్తే అందుకు బదులుగా పది మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను గుర్తించేందుకు ఎన్నో అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించారని, ప్రస్తుతం నిర్వహిస్తున్నారని పర్యావరణ పరిరక్షణ అనేది ఒక దేశానికి ఒక ప్రాంతానికి సంబంధి ంచినది కాదని ఇది ప్రపంచవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్య అన్నారు.

భారత ప్రభుత్వం 1980లో అడవుల నరికివేతను నిషేధించిందని ఆయన గుర్తు చేశారు. అనంతరం శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శమంతకమణి మాట్లాడుతూ పళ్ళు ఫలాలు కలపా కాగితం రబ్బరు ఔషధాలు మొదలగు వాటి కోసం చెట్లను నరకడం అవసరమే అయినప్పటికీ అంతకు రెట్టింపు స్థాయిలో మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత మనమందరం చేపట్ట వలసి ఉంటుం దన్నారు.

ప్రతి విద్యార్థి తన బాధ్యతగా రెండు మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. మన భవిష్యత్తు వెలుగు కోసం చెట్లను విపరీతంగా నరికి రేపటి భావితరాలకు చీకటిని మిగిల్చవద్దని ఆమె అన్నారు.

ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ బాధ్యతను తెలియజేస్తూ విద్యార్థులు వేసిన చిత్రాలు అందరిని విశేషంగా ఆకట్టుకు న్నాయి. వీటిలో కొన్ని చిత్రాలను కాంపిటీషన్కు తీసుకొని వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలలోని ప్రతి విద్యార్థి తో మొక్కలను నాటించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్ రెడ్డి, హై స్కూల్ కోఆర్డినేటర్ జితేందర్, ప్రైమరీ కోఆర్డినేటర్ కామేశ్వరి, ప్రీతి, ఏవో శేఖర్, జోనల్ పెట్ అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

# తనకు న్యాయం చేయాలంటున్న మహిళా పూజారి

## సనత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు

**సనత్ నగర్,జులై12(ప్రజాజ్యోతి) :** సనత్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలోని బబ్బుగూడలో ఓ గుడిపై బస్తీ పెద్దలు కన్నేశారని. తమకు అనుకూలైన వ్యక్తిని నియమించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అంతేకాకుండా 1972 సంవత్సరం నుంచి ఎల్లమ్మ, పోచమ్మ దేవతలకు పూజలు చేస్తున్న తనపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని 66 ఏళ్ళ మహిళా పూజారి కృష్ణవేణి ఆరోపించారు. గుడిలో జరిగే అవకతవకలపై ప్రశ్నించిన తనపై వేధింపులకు పాల్పడుతున్న వారిని చట్టపరంగా శిక్షించాలని కోరుతూ సనత్ నగర్ పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. బాధితురాలి కథనం ప్రకారం బబ్బుగూడలోని పోచమ్మ, ఎల్లమ్మ దేవస్థానంలో ఆమె దేవతలకు పూజలు నిర్వహిస్తున్నారు. గతేడాది బస్తీ అధ్యక్షుడిగా ఎన్నికయిన వ్యక్తి అతనికి అనుకూలంగా ఉన్న ఓ వ్యక్తిని గుడికి అధ్యక్షునిగా ప్రకటించా రన్నారు. ఆ తరువాత అతను మహిళా పూజారి వద్ద నుంచి బలవంతంగా గుడి తాళాలు లాక్కున్నారు. హుండీ డబ్బులకు కూడా లెక్కలు చెప్పడం లేదని, ఇష్టారీతిన ఆ డబ్బులను తీస్తున్నారని ఆరోపించారు.




జూలై 10న పెద్దల సమక్షంలో వారితో మాట్లాడగా తననే పూజారిగా ఉంచాలని నిర్ణయించారన్నారు. ఈ క్రమంలో పలువురు మహిళలో తో పాటు మరికొందరు తమ నివాసం వద్దకు వచ్చి బెదిరించే యత్నం చేశారన్నారు. అంతేకాకుండా పోలీసు వాహనం తీసుకొచ్చి బలవంతంగా ఎక్కించే ప్రయత్నం చేశారన్నారు. దీంతో తాను భయభ్రాంతులకు గురయ్యాయనని చెప్పారు. కాబట్టి గుడి విషయంలో అక్రమాలకు పాల్పడడమే కాకుండా తమను వేధిస్తున్న సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదు అందజేశారు.

# భారతీయ విద్యార్థులను ఆహ్వానించిన బ్రిటీష్ కౌన్సిల్




**హైదరాబాద్, జూలై 12 (ప్రజా జ్యోతి) :**యుకెలో అంతర్జాతీయంగా విద్యా అవకాశాలు, కల్చరల్ ఎక్స్ఛేంజ్ సంస్థ బ్రిటిష్ కౌన్సిల్ భారతదేశం నుండి విద్యార్థులను భారత కాలమానం ప్రకారం జూలై 29 మ. 3 నుంచి సా. 5 వరకు జరిగే స్టడీ యుకె ప్రీ-డిపార్చర్ బ్రీఫింగ్ లో పాల్గొనడానికి ఆహ్వానిస్తోందని బ్రిటీష్ కౌన్సిల్ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ వర్చువల్ ఈవెంట్ యూకే ఉన్నత విద్యా సంస్థలో చదువుకోవడానికి ఆఫర్ పొందిన విద్యార్థుల కోసం రూపొందించ బడిందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి గాయాలు

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కందుకూరు పోలీసులు



**మహేశ్వరం, జులై 12,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం బండమీది గూడూరు గ్రామానికి చెందిన గోల్కొండ జంగయ్య తండ్రి లేట్ జంగయ్య, వయస్సు 57సం.రాలు అను వ్యక్తి తన టివిఎస్ లూనా గల దానిపై తన మరదలు లక్ష్మమ్మ ను ఎక్కించుకొని జైత్వారం గ్రామం నుండి గూడూర్ గ్రామం వెళు ్తుండగా మార్గమధ్యలో కొత్తగూడ గ్రామానికి దగ్గరలో ఉన్న మద్ది లక్ష్మారెడ్డి పౌల్ట్రీ ఫామ్ దగ్గరకు రాగానే కొత్తగూడ నుండి జైత్వారం వైపు వెళ్తున్న బోర్వెల్ వాహనం టి ఎస్ 05-ఈ ఎల్ -8916 గల దానిని నడుపు డ్రైవరు అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి జంగయ్య నడుపుతున్న లూనా కి టక్కరు ఇవ్వగా జంగయ్య అక్కడికక్కడే తలకు తీవ్ర రక్తగాయం అయి చనిపోగా లక్ష్మమ్మ కి గాయాలు అయినవి లక్ష్మమ్మ ను వెంటనే చికిత్స నిమిత్తం 108 ఆంబ్యులెన్స్ నందు ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయంలో కందుకూర్ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు తితిదే తోడ్పాటునివ్వాలి

**టిటిడి చైర్మెన్ బీఆర్ నాయుడుకు అఖిల భారత పురాతన ఆలయాల పునరుద్ధరణ ట్రస్ట్ వినతి**



హైదరాబాద్, జూలై 12 (ప్రజా జ్యోతి) : దేశ వ్యాప్తంగా చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యమున్న పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు తితిదే తోడ్పాటును అందించాలని అఖిల భారత పురాతన ఆలయాల పునరుద్ధరణ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ట్రస్ట్ ఛైర్మెన్ ఆర్కే జైన్, ట్రస్టీలు జస్మత్ పటేల్, రితీష్ జాగిర్దార్, ఉమేష్ శర్మ, వెంకటేష్ గుప్త తదితరులు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడును కలిసి వినతి పత్రం అందజేశారు. భారతదేశం, విదేశాలలో జరుగుతున్న ఆలయ పునరుద్ధరణ పనుల గురించి ఈ సందర్భంగా వారు నాయుడుకు వివరించారు. అలాగే శ్రీ రామచంద్ర ఆశ్రమం కన్హా(గ్రామం) శంషాబాద్ అధ్యక్షుడు కమలేష్ పటేల్ శ్రీలంకలో జరుగుతున్న 2 దేవాలయాల పునరుద్ధరణ, మోహినాబాద్ లోని శ్రీ బాలాజీ ఆలయ పునర్నిర్మాణం గురించి సమాచారం అందించారు. వివరణాత్మక సమాచారం విన్న తర్వాత బి.ఆర్.నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ టిటిడి తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## గురు పూజోత్సవ సందర్భంగా శిల్పారామములో కూచిపూడి నృత్యం





శేరిలింగంపల్లి,జూలై 12(ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధి శిల్పారామములో గురుపూజోత్సవం రెండవ రోజు సందర్భంగా ఆచార్య అభివందనం కార్యక్రమం లో కందుల కూచిపూడి నాట్యాలయం గురువు రవి కూచిపూడి శిష్య బృందం వారి గురువు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార్ అవార్డీ డాక్టర్ వేదాంతం సత్య నృసింహ శాస్త్రి కి ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్గా బాల కృష్ణన్ నాయిర్ డైరెక్టర్ ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషియన్ ఇన్ఫర్మేషన్,గురువులు రఘుపాత్రుని శ్రీకాంత్, కుమారి కొక విజయలక్ష్మి, నల్లమోలు లక్ష్మి ,ప్రిన్సిపాల్ శోభారాణి విచ్చేసి గురు వందన సమర్పించారు.రవి కూచిపూడి శిష్య బృందం కూచిపూడి ప్రదర్శనలో మూషిక వాహన, పుష్పాంజలి,మహా గణపతి,జతిస్వరం, వినరో భాగ్యము,వచ్చెను అలిమేలు మంగ, అన్నపూర్ణే విశాలాక్షి, తక్కువేమి మనకు,వెడలేరా వయ్యారాలు ,ఇందరికి అభయమిచ్చు,కృష్ణం కలయసఖి, కృష్ణం లీలలు ,తిల్లాన అంశాలను లాస్య, కమల,స్తుతి,నాగ సాహితి,మధు వైష్ణవి, జాహ్నవి, వర్ష, మణిమాల,నిదున,వాసవి,చార్వి, జోషిత, మిత్రవింద,శ్రీలేఖ,మధులిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# భూగర్భ డ్రైనేజీ మంచినీటి పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పిఎస్ సి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి

శేరిలింగంపల్లి,జూలై 12 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ పరిధిలో ఎమ్మెల్యే- ఎస్ డి ఎఫ్ జల మండలి నిధులు రూ.2 కోట్ల 15 లక్షల 50 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణం పనులకు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ .చందానగర్ డివిజన్ పరిధిలోని వేము కుంట ,ఇందిరానగర్,సురక్ష ఎన్‌క్లేవ్, శంకర్ నగర్,హుడా ఫేస్ 2, పిఏ నగర్ కాలనీలలో రూ. 1 ఒక కోటి 5 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపట్టబోయే భూగర్భ డ్రైనేజి పైప్ లైన్ నిర్మాణ పనులకు మంచి నీటి పైప్ లైన్ నిర్మాణం పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి,జలమండలి అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పిఏసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఏసి ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. భూగర్భ డ్రైనేజి సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నాం అని, పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా కార్పొరేటర్లు, మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో శనివారం వేము కుంట, ఇందిరానగర్, సురక్ష ఎన్‌క్లేవ్, శంకర్ నగర్,హుడా ఫేస్ 2, పిఏ నగర్ కాలనీలలో శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు,అత్యవసరం ఉన్న చోట, నిత్యం పొంగుతున్న ప్రాంతలలోప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేశారు.ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి గాని,కార్పొరేటర్ దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని,కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ,కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు.మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, యుజిడి పైప్ లైన్ మంచి నీటి పైప్ లైన్ నిర్మాణము వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టా లని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూ డదని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని పీఏసీ ఛైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఏసి ఛైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది, నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని,అదేవిధంగా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోజకవర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పిఏసి ఛైర్మన్ గాంధీ తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డి జి ఎం నారాయణ, మేనేజర్లు సునీత, శిరీష,నాయకులు కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బీసీ వర్గాల అభ్యున్నతి,ఆకాంక్షలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ

**జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి**



మహేశ్వరం, జూలై 12,(ప్రజా జ్యోతి) బీసీ వర్గాల అభ్యున్నతి,ఆకాంక్షలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ అని జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అనే విషయం నాడు మర్రి చెన్నారెడ్డి నేడు రేవంత్ రెడ్డిలు నిరూపించారు, వారి నిర్ణయం, కాంగ్రెస్ అభిమతం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయాలు అని అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన మాటకు కట్టుబడి కులగణతో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ హామీ అమలుచేసి బీసీ వర్గాల ఆశయాలకు న్యాయం చేస్తూ 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాబినెట్ నిర్ణయం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ కోటాకు ఆమోదం చారిత్రాత్మక నిర్ణయం దేశంలో ఎక్కడ లేనివిధంగా బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం. 2018 పంచాయతీరాజ్ చట్టం సవరణ చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.రిజర్వేషన్ల అమలును జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యారోపణలను ప్రజలు పట్టించుకోరని బదులుగాపై ప్రేమొంటే ఇప్పటికైనా ప్రభుత్వానికి సహకరించాలని పాండురంగా రెడ్డి అన్నారు.

## లఖోటియా కాలేజ్ ఆధ్వర్యంలో ట్రాషిక్ - ది బెస్ట్ అవుట్ ఫ్యాషన్ షో



బంజారాహిల్స్,జూలై12(ప్రజాజ్యోతి) : లఖోటియా కాలేజ్ ఆఫ్ డిజైన్ ఆధ్వర్యంలో బంజారా హిల్స్ క్యాంపస్, రోడ్ నంబర్ 10లో ట్రాషిక్ – ది బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్ ఫ్యాషన్ నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ "ట్రాషిక్" అనేది "ట్రాష్" మరియు "చిక్" లను కలిపి, వ్యర్థాలను ఫ్యాషన్, క్రియాత్మకమైన మరియు అద్భుతమైనదిగా మార్చే స్ఫూర్తిని సంగ్రహిస్తుంది. విద్యార్థులు ఫాబ్రిక్ అవశేషాలు, ప్లాస్టిక్ సీసాలు, వార్తాపత్రికలు మరియు ఇతర విస్మరించబడిన వస్తువులు వంటి రీసైకిల్ చేయబడిన మరియు పునర్వినియోగించబడిన పదార్థాల నుండి పూర్తిగా తయారు చేయబడిన దుస్తులు మరియు ఉపకరణాలను కలిగి ఉన్న ఆకట్టుకునే ఫ్యాషన్ షోను ప్రదర్శించారు – స్థిరత్వం మరియు శైలి కలిసి ఉండవచ్చని రుజువు చేశారన్నారు. లఖోటియా కాలేజ్ ఆఫ్ డిజైన్ మేనేజింగ్డైరెక్టర్ మహ్మద్ అఫాన్ ముజాహిద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ "ట్రాషిక్ అనేది కేవలం ఒక సంఘటన కాదు – ఇది ఒక ప్రకటన. ఇది వ్యర్థాల పట్ల మన దృక్పథాన్ని మార్చుకోవడం మరియు విస్మరించబడిన పదార్థాలను కళాఖండాలుగా పునర్నిర్మించవచ్చని గుర్తించడం గురించి. ఈ రన్‌వేపై ఉన్న ప్రతి సృష్టి ఒక శక్తివంతమైన సందేశాన్ని కలిగి ఉంది: వ్యర్థాలు విలువలేనివి కావు. లఖోటియా కాలేజ్ ఆఫ్ డిజైన్‌లో, బాధ్యతాయుతమైన మరియు భవిష్యత్తును ఆలోచించే సృజనాత్మకతను పెంపొందించడంలో మేము నమ్ముతాము. మా విద్యార్థులు అసాధారణమైన ఆవిష్కరణలను ప్రదర్శించారు, స్థిరత్వం అనేది ఒక ధోరణి కాదు, అది ఒక జీవన విధానం అని మనందరికీ గుర్తు చేస్తున్నారు. స్థిరత్వం గురించి మాట్లాడకుండా, దానిని జీవించే, నిర్మించే మరియు దానిని ప్రేరేపించే తరం మనమందరం అయిపోదాం అని అన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో హస్తకళల థీమాటిక్ ఎక్సిబిషన్ ఘనంగా ప్రారంభం



**శేరిలింగంపల్లి,జూలై 12 (ప్రజాజ్యోతి):** ఉప్పల్ మినీ శిల్పారామంలో పది రోజులపాటు నిర్వహించబోయే హస్తకళల థీమాటిక్ ఎక్సిబిషన్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా శృతి పాటిల్ ఐఐఎస్, అడిషనల్ డైరెక్టర్ జనరల్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్,సువర్చలా, అసిస్టెంట్ డైరెక్టర్, అభివృద్ధి కమిషనర్ (హస్తకళలు), మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్, భారత ప్రభుత్వం,జి.కిషన్ రావు, ఐఏఎస్, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్, శ్రీ దోశాడ కృష్ణచారి,నేషనల్ అవార్డు గ్రహీత (సిల్వర్ ఫిలిగ్రి) విజయసాగర్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్, ఏపిపిసి పాల్గొన్నారు. ముఖ్య అతిథులు ఎక్సిబిషన్‌లో ఏర్పాటు చేసిన వివిధ హస్తకళా స్టాల్స్‌ను సందర్శించి,కళాకారుల పనితీరును ప్రశంసించారు. వారు తయారు చేస్తున్న వస్తువుల తయారీ విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కళాకారులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు శిక్షణలు పొందినవారు,తమ ఉత్పత్తులను అమ్ముతూ



జీవనోపాధిని మెరుగుపరుచుకుంటున్నారు. ఈ సందర్భంలో శృతి పాటిల్ మాట్లాడుతూ...మన సంప్రదాయ కళలకు స్థిరమైన ప్రోత్సాహం అవసరం. ఈ కళలను కొనసాగించాలంటే ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యం,అని అన్నారు. ఈ ఎక్సిబిషన్, అభివృద్ధి కమిషనర్ (హస్తకళలు), మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్, గోవెర్నమెంట్ ఆఫ్ ఇండియా వారి ఆర్థిక సహకారంతో, ఆంధ్రప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్, హైదరాబాద్ వారి నిర్వహణలో జూలై 12 నుండి 21వ తారీకు వరకు జరుగుతుంది. ఇందులో 50 మంది హస్తకళా కారులు పాల్గొంటున్నారు. కొండపల్లి బొమ్మలు,నరసాపురం లేసు, చేర్యాల పెయింటింగ్స్, సవర పెయింటింగ్స్, లక్క బొమ్మలు,పామ్ లీఫ్ క్రాఫ్ట్, బోబిన్ లేస్ వంటి అనేక హస్తకళ ఉత్పత్తుల ప్రదర్శనతో పాటు అమ్మకాలూ జరుగుతాయి. ప్రతి రోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా సందర్శకులకు ఆకర్షణగా నిలవనున్నాయి.

# భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభు ముదిరాజ్‌కు ఘన సన్మానం

**సన్మానించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు,శంషాబాద్ సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి**

**రాజేంద్రనగర్, జూలై 12 (ప్రజా జ్యోతి)** భవన నిర్మాణ కార్మిక సంఘం విస్తృత కౌన్సిల్ సమావేశంలో శంషాబాద్ పట్టణానికి చెందిన అన్యపు ప్రభు ముదిరాజు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శనివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలో అన్నెపు ప్రభు ముదిరాజ్ ను ఘనంగా సన్మానించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి ఇతర నాయకులు సన్మానించారు.

ఈ సందర్భంగా పర్వతాలు మాట్లాడుతూ శంషాబాద్ పట్టణం రోజు రోజుకు విస్తరిస్తున్నది భవన నిర్మాణ కార్మికులు సంఖ్య గణనీయంగా తిరుగుతున్న నేపథ్యంలో అన్యపు ప్రభు జిల్లా అధ్యక్షుడు కావడం గర్వకారణమని అన్నారు. కష్టపడి కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించాలని ఆయన సూచించారు. మరెన్నో పదవులను పొందడానికి ప్రయత్నం



చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మల్లేష్, జిల్లా సీనియర్ నాయకులు శంకరయ్య, బాబురావు, రాజేందర్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, అరుణ్ కుమార్, గిలక రాజు తదితరులు పాల్గొన్నారు.



# మురుకుంట్ల అరవింద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, జులై 12,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ జన్మదినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆమె సమక్షంలో కేక్ కట్ చేసి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్‌కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రామిరెడ్డి, ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా కుబేర వస్త్ర ప్రపంచం ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ జూలై 12 ప్రజా జ్యోతి ప్రతినిధి** కర్మన్ ఘాట్ కుబేర వస్త్రాలయం కొత్త కాపు యాదవ రెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా తమ మొదటి శాఖను గొప్పగా ప్రారంభోత్సవం చేశారు ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి హాజరై ప్రారంభించాడు, అదేవిధంగా సినీ హీరోయిన్, కుమారి ఐశ్వర్య రాజేష్,హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో 100 వస్త్రాలయాలను స్థాపించాలని కొనియాడారు, ప్రేక్షకులు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై అభిమానాన్ని తెలియజేశారు ఈ ప్రారంభోత్సవంలో బిజెపి నాయకులు, ఆచారి, ఉప్పల శ్రీనివాస్ గుప్త ఏసిపి కృష్ణయ్య సిఐ ,,బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, యూట్యూబ్ స్టార్ డ్యాన్సులు ప్రేక్షకులను ఆకట్టు కొన్నాయి